పత్రికా ప్రకటన తేదీ : 04-01-2019.

కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే ప్రతిష్టాత్మక సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ (సిబిఐపి) ఆవార్డును ఈ ఏడాదికి తెలంగాణ మైనర్ ఇరిగేషన్ కి చీఫ్ ఇంజనీర్ కే. శ్యామ్ సుందర్ అందుకున్నారు

న్యూడిల్లీ లో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ శాఖా సహాయమంత్రి రాజ్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఈ ఆవార్డును కే. శ్యామ్ సుందర్ కు అందించారు.

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ (సిబిఐపి) జ్యూరీ ఇటీవలనే కే. శ్యామ్ సుందర్ ను ఈ ప్రతిష్టాత్మక ఆవార్డు కోసం ఎంపిక చేసింది.

సాగునీటి వనరుల నిర్వహణలో మెరుగైన పనితీరును ప్రదర్శిస్తూ మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ కు పాటు పడుతున్నందుకు ఈ అవార్డు లభించింది.

సాగు నీటి రంగంలో విశేష కృషి చేసి దేశంలోనే తెలంగాణ మైనర్ ఇరిగేషన్ పలు రంగాల్లో అగ్రగామిగా నిలిపినందుకు ఈ ఆవార్డు కోసం కే. శ్యామ్ సుందర్ ను ఎంపిక చేసినట్లు బోర్డు ప్రకటించింది.

నీటిపారుదల నిల్వలు, సరస్సుల పునరుద్ధరణ విభాగంలో ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అవార్డు దక్కించుకున్న మిషన్ కాకతీయ

అవార్డుల కార్యక్రమ అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కే. శ్యామ్ సుందర్ మీడియాతో మాట్లాడుతూ, మార్చి 12, 2015 లో

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ లో ఈ పథకానికి సిఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారని, సీఎం కేసీఆర్ దూర దృష్టి తో మిషన్ కాకతీయ పథకాన్ని ప్రారంభించారని చెప్పారు.

గ్రామీణ జీవనాన్ని బలోపేతం చేసే దిశలో సిఎం కేసీఆర్ ఈ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేశారని, మిషన్ కాకతీయ సాధిస్తోన్న విజయాలను తెలుసుకునేందుకు రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు అసక్తి చూపించాయని శ్యామ్ సుందర్ పేర్కొన్నారు.

8 వేల 7 వందల కోట్లతో 27,167 చెరువుల పునఃరుద్దరణ పనులను చేపట్టామని, మిషన్ కాకతీయతో భూగర్భ జలాల నిల్వలు పెరిగాయని తెలిపారు.

చెరువుల్లో నీరు ఇంకిపోయే సామర్థ్యం 4 నుంచి 7 రోజులు పెరిగిందని, చెరువు పూడిక తీసిన మట్టి తరలింపులో దాదాపు 9 వందల కోట్లు ప్రభుత్వం సేవ్ చేసిందని శ్యామ్ సుందర్ చెప్పారు.

రైతులు స్వచ్ఛందంగా ఆ మట్టిని వారి పోలాల్లో పోసుకున్నారని, ఇప్పటికే రెండు సార్లు మిషన్ కాకతీయ ఫలితాలను రాష్ట్ర ప్రజలు చూసారని ఆయన తెలిపారు.

కేంద్రం మిషన్ కాకతీయ కు ఒక్క రూపాయి ఇవ్వలేదని,

ఇండస్ట్రియల్, ఫార్మసి కంపెనీలు, ప్రజలు స్వచ్ఛందంగా మిషన్ కాకతీయ ట్రస్టుకు 17 కోట్లు ఇచ్చారని శ్యామ్ సుందర్ తెలిపారు.

కొత్త చెరువుల తవ్వకాలు, గొలుసు కట్టు చెరువుల అభివృద్ధి ని త్వరలో చేపట్టనున్నట్లు శ్యామ్ సుందర్ వెల్లడించారు.

ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి రాజ్ కుమార్ సింగ్, సిబిఐపి ఉపాధ్యక్షుడు మసూద్ హుస్సేన్, కార్యదర్శి వి. కే. కంజిల్లా, కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి యు.పి. సింగ్, సాంప్రాదాయేతర ఇంధన వనరుల శాఖ కార్యదర్శి ఆనంద్ కుమార్, కేంద్ర విద్యుత్ శాఖ కార్యదర్శి అజయ్ కుమార్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

-----------------------------------------

జారీ చేసిన వారు : పౌర సంబంధాల అధికారి, తెలంగాణ రాష్ట్ర సమాచార కేంద్రం,తెలంగాణ భవన్, న్యూఢిల్లీ